

సాక్షి
పల్నాడు
ఆదివారం । 6 । అక్టోబర్ । 2024



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 588.20 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి కుడికాలువకు 10,350 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



పులిచింతల ప్రాజెక్టు నీటి నిల్వ
అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 29,802 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 16,000 క్యూసెక్కులు వదులుతున్నారు.



సాగునీటి సమాచారం
తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 8004 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1791 క్యూసెక్కులు వదిలారు.

న్యూస్‌రీల్

గాయత్రీదేవిగా బాలచాముండేశ్వరి



అమరావతి: ప్రముఖ శైవక్షేత్రం అమరావతిలోని బాలచాముండిక సమేత అమరేశ్వరాలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శనివారం బాలచాముండేశ్వరి అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించారు. దసరా వేడుకలలో మూడో రోజు గాయత్రీదేవి అలంకారంలో బాలచాముండేశ్వరి అమ్మవారిని సహస్ర కుంకుమార్చన, దేవీ ఖడ్గమాల, త్రిశల, లలితా సహస్రనామార్చన, శ్రీచక్రార్చనతోపాటుగా గాయత్రీదేవికి సంధ్యా సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని జ్వాలాముఖి, మహిషాసుర మర్దని అమ్మవార్లకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అన్నపూర్ణాదేవిగా అలంకరించి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో దేవాలయాలలో పూజలలో పాల్గొన్నారు.

నవంబరు 25న మహారుద్రాభిషేకం



గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం- 2024 పోస్టర్‌ల ను బీజేపీ నేతలు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ.. శివకేశవులకు ఇష్టమైన కార్తిక మాసంలో సొసైటీ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా మహా రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమానికి అఘోర్ అఖడా ఉత్తరాధికారి శ్రీ రాజేష్ నాథ్‌జీ ఉజ్జయిని రానున్నట్లు తెలిపారు. గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఓపెన్ ఆడిటోరియంలో నవంబర్ 25వ తేదీన సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఎంట్రీ పాసులు ఉచితంగా ఇస్తామని తెలిపారు. వివరాలకు ఫోను నెంబరు 9949148006లో సంప్రదించాలన్నారు. మహా రుద్రాభిషేక నిర్వాహకురాలు గాయత్రి బెహరా, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు గోపికృష్ణ, జనసేన నాయకులు అడపా మాణిక్యాలరావు, కళ్యాణ్, సొసైటీ అధ్యక్షుడు అనిల్ బెహరా, సాయి, శశాంక్ శర్మ, ఉపేంద్ర మేళం స్వరూపరాజు, సాదు రామకృష్ణ, శివశక్తి రాష్ట్ర నాయకురాలు లక్ష్మి, రామానుజ దాసి, గుడిబడి నాయకులు రామరాజు త్రికోటేశ్వరరావు పాల్గొన్నారు.

8న బాలికా సంరక్షణపై పోటీలు

నరసరావుపేట ఈస్ట్: జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 8న శంకరభారతీపురం జెడ్పీ హైస్కూలులో పాఠశాల స్థాయి విద్యార్థులకు బాలిక సంరక్షణ అంశంపై వ్యాస రచన, డిబేట్, చిత్రలేఖనం పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అభ్యర్థన మేరకు నిర్వహిస్తున్న పోటీలలో విజేతలకు ఈనెల 11వ తేదీన వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు అందచేస్తారని వివరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు తమ పరిధిలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రూ.77.70 లక్షలు పలికిన చేపల చెరువు

సంతమాగులూరు (అద్దంకి): సంతమాగులూరులోని సచివాలయంలో శనివారం నిర్వహించిన 250 ఎకరాల చేపల చెరువు వేలంలో అత్యధిక ధర పలికింది. అధికారులు నిర్వహించిన వేలంలో రూ.77.70 లక్షలు పలికింది. ఏల్చూరుకు చెందిన ఇప్పల వెంకటరెడ్డి చెరువును వేలం పాడి మూడు సంవత్సరాలు 2027 జూన్ వరకు చేపలు పట్టుకునే హక్కును పొందాడు. వేలం సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్సై పట్టాభిరామయ్య ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

కప్పం కట్టాల్సిందే..

- జిల్లాలో 129 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించిన ప్రభుత్వం
- తాము చెప్పిన వారికే దక్కాలంటున్న ప్రజాప్రతినిధులు
- నియోజకవర్గంలో నగం దుకాణాలు తనకే కావాలంటున్న యువ ఎమ్మెల్యే
- ప్రతి దుకాణానికి రూ.30 లక్షలు కట్టాల్సిందే అంటున్న తొలిసారి నెగ్గిన ఎమ్మెల్యే
- కొడుకుల ద్వారా సిండికేట్ నడిపిస్తున్న సీనియర్ నేత
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం
- ఇప్పటికి జిల్లాలో దాఖలైంది 138 దరఖాస్తులు మాత్రమే

జిల్లాలో తెలుగు తమ్ముళ్ల దందా



సాక్షి, నరసరావుపేట: ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ ద్వారా మందుబాబులకు కిక్కు ఏ మేరకు వస్తుందో తెలియదు గానీ టీడీపీ నేతలకు మాత్రం పూర్తిగా ఎక్కింది. జిల్లాలో 129 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించారు. టీడీపీ నేతలకే అన్ని దుకాణాలు దక్కేలా ప్రజాప్రతినిధులు వ్యవహారం నడిపిస్తున్నారు. తమని కాదని మద్యం దుకాణాలు దక్కించుకుంటే ఎలా వ్యాపారం చేస్తారో చూస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. టీడీపీ నేతలే మద్యం సిండికేట్‌గా మారి ఒక్కో షాపునకు నాలుగైదు దరఖాస్తులు దాఖలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. ఒకవేళ టెండర్లు వేసినా తమకు వాటా ఇవ్వాలని బెదిరిస్తున్నారు. దీంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో స్వీకరిస్తుండగా 129 దుకాణాలకుగాను శనివారం నాటికి కేవలం 138 దరఖాస్తులే వచ్చినట్టు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. సర్వం ఎమ్మెల్యే కనుసన్నలలోనే జరుగుతున్నాయి. ప్రతి దుకాణానికి రూ.20-30 లక్షలు కప్పం కట్టాలంటూ హుకుం జారీచేస్తున్నారు. మరోవైపు ఈసారి టెండర్లు దక్కినా ఖర్చు తడిసిమోపెడు అవుతుందని మద్యం వ్యాపారంలో అనుభవం ఉన్నవారు వ్యాఖ్యానిస్తున్నారు. లైసెన్స్ ఫీజు, దుకాణం ఏర్పాటు ఖర్చు, ప్రజాప్రతినిధులు కప్పం, అధికారుల లంచాలు కలిపి సరాసరి ఏడాదికి రూ.1.30 కోట్లు అవుతుందని అంటున్నారు. కారణంతో టెండర్లు వేయడానికి ఆలోచిస్తున్నారు.

- జిల్లాకు చెందిన ఓ సీనియర్ ఎమ్మెల్యే తన కొడుకులను రంగంలోకి దింపి ఆ నియోజకవర్గంలో మద్యం సిండికేట్ వ్యవహారాలు చక్కబెడుతున్నారు. ప్రతి షాపునకూ నలుగుర్ని కేటాయించి వారే టెండర్‌లో పాల్గొనేలా ఆదేశాలు జారీ చేస్తున్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా దరఖాస్తు చేసి వారికి దుకాణం వస్తే వ్యాపారం ఎలా చేస్తారో చూస్తామని ఇప్పటికే హెచ్చరికలు జారీచేశారు. కొత్త వ్యక్తులకు పొరపాటున మద్యం షాపు దక్కినా మనం చెప్పిన వారికే అంతోఇంతో తీసుకొని ఇవ్వాల్సిందేనంటున్నారు. ఒక్కో షాపునకు స్థానిక ఎమ్మెల్యేకు రూ.30 లక్షలు కప్పం కట్టాల్సిందేనని ధర నిర్ణయించారు.
- గత ఎన్నికల్లో రూ.130 కోట్లు ఖర్చుచేశానని, మద్యం దుకాణాలను తన టీం చూసుకుంటుందని స్థానిక టీడీపీ నేతలకు ఓ యువ ఎమ్మెల్యే అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. దీనిపై నియోజకవర్గ టీడీపీ నేతల్లో వ్యతిరేకత రావడంతో ఊర్లో రెండు దుకాణాలుంటే ఒకటి ఎమ్మెల్యేకు మరొకటి స్థానిక టీడీపీ నేతలకు కేటాయించేలా ఒప్పందం కుదిరినట్లు తెలిసింది.
- జిల్లాలో తొలిసారి ఎన్నికైన ఓ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఏ పార్టీకి చెందిన వారు మద్యం దుకాణాలు దక్కించుకున్నా తనకు ఇబ్బందిలేదని, ప్రతి షాపునకూ తనకు రూ.30 లక్షలు ఇవ్వాలని అతని అనుచరుల చేత ఇప్పటికే టెండర్లు వేద్దామనుకునే ఆశావహులకు సందేశం పంపినట్లు సమాచారం. దీంతో తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. డబ్బులిస్తే ఏపార్టీ వారికైనా మద్యం దుకాణం ఏర్పాటుకు సహకరించడమేంటని ప్రశ్నిస్తున్నారు. తాను ఎన్నికల్లో భారీగా ఖర్చుపెట్టానని వీలైనంత త్వరగా డబ్బులు రాబట్టుకోవాలంటే తప్పదని ఆ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారని తెలుస్తోంది.
- జిల్లాకు చెందిన మరో సీనియర్ ఎమ్మెల్యే కొత్త ప్రతిపాదన తీసుకువచ్చారు. నియోజకవర్గంలో మద్యం టెండర్ దక్కించుకున్న పాటదారుడుకి 25 శాతం వాటా పోను మిగిలిన 75 శాతం వాటా తాను సూచించిన వారికి ఇవ్వాలనే హుకుం జారీ చేశారు. దీంతో టెండర్ వేసేందుకు ముందుకు వచ్చే వారి సంఖ్య బాగా తక్కువగా ఉంది.
- జిల్లా సరిహద్దులో ఉన్న మరో సీనియర్ ఎమ్మెల్యే టెండర్లు టీడీపీ వారు మాత్రమే వేయాలని ఆదేశాలిచ్చారు. కాదని ఆఫ్‌లైన్ విధానంలో వేయడానికి వచ్చే వారిని అడ్డుకోమని చెప్పడంతో ఆ నియోజకవర్గం పరిధిలోని సీఐ ఒకర్ని బెదిరించినట్టు తెలుస్తోంది. తన అనుమతి లేకుండా ఆఫ్‌లైన్ ద్వారా టెండర్ వేసి దక్కించుకున్న వారిని వ్యాపారం చేయనిచ్చేది లేదని వృథా ప్రయాస వద్దని స్వీట్ వార్నింగ్ ఇస్తున్నారట.
- మరో ఇద్దరు ఎమ్మెల్యే మాత్రం టీడీపీకి చెందిన వారే మద్యం వేలం పాటలో పాల్గొనాలని, షాపులు కేటాయించిన తరువాత ఎంత ఇవ్వాలో మళ్లీ చూద్దామని సెలవిస్తున్నారట.

129 దుకాణాలకు రెండేళ్లలో రూ.169.15 కోట్ల రాబడి

పల్నాడు జిల్లాలో తొలి విడతలో 129 మద్యం దుకాణాలకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయగా ఇందులో వార్షిక ఏడాదికి రూ.55 లక్షలు చెల్లించే దుకాణాలు 33, రూ.65 లక్షలు చెల్లించే దుకాణాలు 96 ఉన్నాయి. రెండవ ఏడాదికి ఒక్కో దుకాణంపై 10శాతం లైసెన్సు రుసుం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో మొదటి ఏడాది రూ. 55 లక్షలు చెల్లించే దుకాణం రూ.60.50 లక్షలు, మొదటి ఏడాది రూ.65 లక్షలు చెల్లించే దుకాణం రూ.71.50 లక్షల చొప్పున చెల్లించాల్సిఉంది. ఈ లెక్కన ప్రభుత్వానికి తొలి ఏడాది 129 దుకాణాలపై లైసెన్సు రుసుం రూపంలో రూ. 80.55 కోట్లు, రెండవ ఏడాది రూ.88.6 కోట్లు చొప్పున రెండేళ్లకు రూ.169.15 కోట్లు రాబడి రానుంది. ఇది కాకుండా మద్యం దుకాణాల కోసం వేసే ప్రతి దరఖాస్తుకు రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉండటంతో ఈ మొత్తం రూ.కోట్లలో ఉండే అవకాశముంది.

8న జాబ్ మేళా

నరసరావుపేట ఈస్ట్: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని స్కిల్‌హబ్ నాక్ ట్రైనింగ్ సెంటర్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజీరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళాకు టాటా కాపిటల్, పేటీఎం, జయలక్ష్మి ఆటోమోటివ్, మాస్టర్ మైండ్స్ వంటి సంస్థలు హాజరై అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంటారని వివరించారు. జాబ్ మేళాకు 10వ తరగతి నుంచి పీజీ, డిప్లమో, బీటెక్, ఫార్మసీ విద్యార్హత గల 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువత నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని స్పష్టం చేశారు. వివరాలకు ఎం.వీరాంజనేయులు 9160200652, ఎ.రమ్య 7702921219 లను సంప్రదించాలని సూచించారు.

ఖజానా ఉద్యోగులకు అలసత్వం తగదు

ఖజానా శాఖ డైరెక్టర్ మోహనరావు

చీరాల టౌన్: ఉపఖజానా కార్యాలయాలకు వచ్చే ఉద్యోగులకు, బిల్లుల మంజూరులో అలసత్వం ప్రదర్శించవద్దని ఖజానా శాఖ డైరెక్టర్ ఎస్.మోహనరావు సూచించారు. శనివారం చీరాల ఉపఖజానా కార్యాలయాన్ని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అధికారి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. 2023-24లో చీరాల ఉప ఖజానా కార్యాలయం నుంచి జరిగిన ఆర్థిక లావాదేవాలకు సంబంధించిన రికార్డులను, బిల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కొంతకాలంగా చీరాల ఖజానా కార్యాలయంపై వస్తున వివిధ ఆరోపణలు, నూతన ఉద్యోగుల నియామకాలు, పాత ఎస్టీవో సస్పెండ్ తదితర అంశాలపై ప్రస్తుత ఎస్టీవో ఎంవీ.సుబ్బారావుతో చర్చించారు. ఖజానా డైరెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. ఉపఖజానా కార్యాలయం నుంచి ఫించన్లు, వేతనాలు అందించే బిల్లులను సక్రమంగా ఉంటేనే మంజూరు చేయాలని, ప్రతి అంశాన్ని తప్పనిసరిగా కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీవో, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

అన్నపూర్ణే సదాపూర్ణే..



కనుల పండువగా సాగుతున్న ఆది దంపతుల నగరోత్సవం (ఇన్‌సెట్‌లో) అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ



కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు

- వైభవంగా శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- ఇంద్రకీలాద్రికి తరలివస్తున్న అశేష భక్తజనం
- దుర్గమ్మకు బంగారు, వెండి కానుకల సమర్పణ
- వీఐపీలకు నిర్దేశ సమయంలోనే దర్శనం: కలెక్టర్, సీపీ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దారులన్నీ ఇంద్రకీలాద్రికే సాగుతున్నాయి.. దుర్గగుడి పరిసరాలన్నీ భక్తుల శరణ ఘోషతో మారుమోగుతున్నాయి. అమ్మను భక్తులు కనులారా దర్శించుకుని తరిస్తున్నారు. శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజైన శనివారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు విశేష అలంకరణ, పూజల అనంతరం ఆలయ ఈఓ కె.ఎస్.రామరావు, పోలీసు అధికారులు అమ్మవారిని తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. తెల్లవారుజామునుకే పెద్ద ఎత్తున క్యూలైన్లలో వేచివున్న భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని, మహామండపం దిగువన అన్న ప్రసాదం స్వీకరించారు.

దుర్గమ్మకు కానుకలు

పలువురు భక్తులు దుర్గమ్మకు బంగారు వెండి వస్తువుల ను కానుకలుగా సమర్పించారు. గుంటూరు జిల్లాకు చెందిన చేబ్రోలు పుల్లయ్య సుమారు ఐదు కిలోల వెండితో తయారు చేయించిన నెమలిని సమర్పించారు. ప్రకాశం జిల్లా కొండేపి పట్టణానికి చెందిన అంకురయ్య రూ.18 లక్షల విలువైన బంగారు మంగళసూత్రాలు, నానుతాడును ఆలయ ఈఓ రామరావు, సీపీ రాజశేఖర్ బాబుకు అందచేశారు.

వీఐపీ పాసులకు నిర్దేశ సమయమే

దసరా ఉత్స వాల్లో అమ్మవారి దర్శనం కోసం నిర్దేశ సమయంలోనే వీఐపీలు ఆలయానికి విచ్చేయాలని కలెక్టర్ జి.సృజన, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు సూచించారు. ఇంద్రకీలాద్రిపై ఏర్పాట్లను కలెక్టర్, సీపీ, దుర్గగుడి ఈఓ పర్యవేక్షించారు. మూడు రోజులుగా ఉత్సవాల రద్దీ, వీఐపీల తాకిడిపై చర్చించారు. అమ్మవారిని తొలుత కలెక్టర్ సృజన దర్శించుకున్నారు. అనంతరం మీడియా పాయింట్‌లో కలెక్టర్, సీపీ, దుర్గగుడి ఈఓ మాట్లాడుతూ.. సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనమే తమ ముఖ్య లక్ష్యమన్నారు. ఉదయం ఎనిమిది నుంచి పది, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్యే వీఐపీలు దర్శనానికి రావాలని సూచించారు. ఆ తరువాత వచ్చిన వారిని భక్తులతో కలిపి దర్శనాలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు. వీఐపీల తాకిడితో రూ.500 టికెట్ క్యూలైన్‌లో దర్శనానికి రెండు గంటలు పడితే, రూ.300 టికెట్‌పై అర్ధగంటలో పూర్తవుతోందని సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు.

పలు పాయింట్లలో టికెట్ల తనిఖీలు

దసరా ఉత్సవాల్లో అమ్మవారికి జరిగే ప్రత్యేక ఆర్జిత సేవలకు తొలి రెండు రోజులు జిరాక్స్ కాపీల బెడద తగిలింది. పలు పాయింట్లలో ఆర్జిత సేవ, వీఐపీ టికెట్లను స్కానింగ్ చేస్తుండటంతో శనివారం ఆ బెడద కాసింత తగ్గింది. అమ్మవారికి విశేషం జరిగే ప్రత్యేక లక్ష కుంకుమార్చనకు జిరాక్స్‌లతో పూజలో పాల్గొంటున్న పలువురు భక్తులను దేవస్థానం గుర్తించింది. వారిపై నిఘా పెట్టడంతో శనివారం ఆయా భక్తులు పూజలకు హాజరు కాలేదు. సమాచార కేంద్రం, లక్ష్మీగణపతి ప్రాంగణంలోనూ వీఐపీ టికెట్లను తనిఖీ చేశారు.

అమ్మవారి నివేదనలు ఇలా

- తెల్లవారుజాము 3 గంటలకు బాలభోగ నివేదన
- ఉదయం 6 గంటలకు చిత్రాన్నం నివేదన
- 10.30 గంటలకు రాజభోగ నివేదన
- మధ్యాహ్నం 12 గంటలకు పంచభోగ నివేదన
- సాయంత్రం 4 గంటలకు విశేష భోగ నివేదన
- 6.30 గంటలకు మహా నివేదన



దుర్గమ్మకు హారతులు సమర్పిస్తున్న అర్చకులు

దుర్గగుడిపై నేడు

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు
- 4 గంటల నుంచి అమ్మవారి దర్శనం ప్రారంభం
- 5 గంటలకు ప్రత్యేక ఖడ్గమాలార్చన
- ఉదయం 7, 10 గంటలకు ప్రత్యేక కుంకుమార్చన
- 8 గంటలకు ప్రత్యేక శ్రీచక్రన వార్చన, ప్రత్యేక చండీహోమం
- సాయంత్రం 6.30 గంటల నుంచి అమ్మవారికి మహానివేదన, పంచహారతులు, చతుర్వేద స్వస్తి
- రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం

మూడో రోజు ఆదాయం రూ.45.43 లక్షలు

దసరా ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మకు శనివారం రూ.45.43 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ కెఎస్.రామరావు తెలిపారు. తెల్లవారుజాము నాలుగు నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య ఈ ఆదాయం లభించిందని పేర్కొన్నారు. రూ.500 టికెట్ల ద్వారా రూ.19.24 లక్షలు, రూ.300 టికెట్ల ద్వారా రూ.5.19 లక్షలు, రూ.100 టికెట్ల విక్రయం ద్వారా రూ.4.19 లక్షలు, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.12 లక్షలు, ప్రత్యేక ఆర్జిత సేవా టికెట్ల ద్వారా రూ.1.71 లక్షలు, ఇతర సేవల ద్వారా రూ. 2.17 లక్షలు, మిగిలిన ఆదాయం ఇతర మార్గాల్లో వచ్చిందన్నారు.

కనుల పండువగా నగరోత్సవం

శనివారం సాయంత్రం ఆది దంపతుల నగరోత్సవం కనుల పండువగా సాగింది. మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలోని యాగశాల వద్ద ఆది దంపతులు కొలువై ఉన్న పల్లకీకి ఆలయ అర్చకులు, అధికారులు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ నగరోత్సవం సాగింది. రాజగోపురం ఎదుట ఆదిదంపతులకు ప్రత్యేక పూజలు జరిగాయి.



ఆలయ ప్రాంగణంలో మరిన్ని బారికేడ్లు

అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పోలీసు శాఖ మరిన్ని బారికేడ్లు ఏర్పాటు చేయించింది. ఆర్జిత సేవల్లో పాల్గొన్న భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్ ఏర్పాటు చేయడంతో పాటు దానిలోనే ఆలయ సిబ్బంది, మీడియా సిబ్బంది రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకుంది. అమ్మవారి దర్శనానికి వెళ్లేవారిని ఆలయం వెనుక సీఎం గేటు, వీవీఐపీ క్యూలైన్ ద్వారానే అనుమతిస్తున్నారు. దీంతో ఆలయం ఎదుట కొంత మేర రద్దీ తగ్గుముఖం పట్టింది.



సోషల్ మీడియాలో మూలవిరాట్

అమ్మవారిని ముంబాయికి చెందిన భక్తులు వజ్ర కిరీటాన్ని కానుకగా సమర్పించగా, దానిని శుక్రవారం అలంకరించారు. శుక్రవారం అమ్మవారి మూలవిరాట్ ఫొటో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. సోషల్ మీడియాలో కనిపించిన అమ్మవారి ఫొటోలో కొత్తగా దాతలు ఇచ్చిన వజ్ర కిరీటం ఉండటంతో పోలీసు శాఖ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారికి అలంకరణ సమయంలో, నివేదనల సమయంలో అంతరాలయంలో ఎవరెవరు విధులు నిర్వహించారనే అంశంపై ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఆరా తీసినట్లు సమాచారం.

క్లుప్తంగా

జిల్లా అటవీ అధికారిగా కృష్ణప్రియ

నరసరావుపేట రూరల్: జిల్లా అటవీ అధికారిగా జి.కృష్ణప్రియ నియమితులయ్యారు. ఐఎఫ్ఎస్‌ల బదిలీల్లో భాగంగా ఆమెను పల్నాడు జిల్లా అటవీ అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలనా విభాగం శనివారం ఉత్తర్వులు జారి చేసింది. రాజమండ్రిలోని రాష్ట్ర అటవీ అకాడమీలో ఇప్పటి వరకు కృష్ణప్రియ విధులు నిర్వహించారు. జిల్లా అటవీ అధికారిగా పనిచేసిన రామచంద్రరావును రాష్ట్ర అటవీ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

పంచాయతీ పరిపాలనపై ముగిసిన శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: గ్రామ పంచాయతీల్లో పరిపాలనా వ్యవస్థపై ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీలకు జెడ్పీ సమావేశ మందిరంలో మూడు బ్యాచ్‌లుగా కొనసాగిన శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా రీసోర్స్ పర్సన్ పి.నాగానంత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆస్తులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామ సర్పంచ్‌తో పాటు కార్యదర్శిదే అని అన్నారు. మరొక రీసోర్స్ పర్సన్ బొంతా సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో డీటీఎం కె.నాగేశ్వరరావు, డీసీ పి.పద్మారాణి, ఎస్ఆర్డీ పరిశీలకులు మోహనరావు, డీపీఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

9న గుంటూరులో పుస్తకాల ఆవిష్కరణ

తెనాలి: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ సభను నిర్వహించనున్నారు. అరసం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన వీటిని ఈ నెల 9వ తేదీన ఆవిష్కరించనున్నారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్ 5వ లైనులోని గుంటూరు డిస్ట్రిక్ట్ సీనియర్ సిటిజన్ సర్వీస్ ఆర్గనైజేషన్‌లో సాయంత్రం ఆరు గంటలకు కార్యక్రమం ఉంటుంది. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. కథాస్రవంతి పేరుతో తాజాగా తీసుకొచ్చిన 'వాసిరెడ్డి నారాయణ' కథలు, తెనాలికి చెందిన ప్రఖ్యాత రచయిత్రి 'వాసిరెడ్డి సీతాదేవి' మట్టి మనిషి నవల, అవంత్స సోమసుందర్ 'వజ్రాయుధం' పుస్తకాలను ఆవిష్కరిస్తారు. అరసం జాతీయ సమితి అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ, గుంటూరు మహిళా కాలేజీ తెలుగు శాఖాధిపతి డాక్టర్ వాసిరెడ్డి భవాని, సాహితీ విమర్శకులు డాక్టర్ పి.సుశీలమ్మ, కవి, విమర్శకుడు కె.శరచ్చంద జ్యోతిశ్రీ, అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కోసూరి రవికుమార్ పాల్గొంటారని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.




సరదా దసరాపై ధరల దాడి

- సగటు మనిషి బతుకు దుర్భరం
- పెరిగిన ఉల్లి, టమాటా, ఆయిల్ ధరలు
- పూజా ద్రవ్యాలు, పండ్ల ధరలకు రెక్కలు



నరసరావుపేట: దసరా పండగ వేళ సగటు మనిషి ఉసూరుమంటున్నాడు. ఆదాయానికి, ఖర్చుకు పొంతన కుదరడం లేదు. కూటమి ప్రభుత్వంలో నిత్యావసరాలతో పాటు కూరగాయలు, పూజా ద్రవ్యాల రేట్లు మండిపోతున్నాయి. దీంతో బెంబేలెత్తిపోతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో సామాజిక భద్రత పింఛన్ రూ.1000 పెంచి అందరిపై ధరల భారం మోపింది. 20 శాతం నుంచి 50శాతం వరకు అన్నీ ధరలు పెరిగాయి. వంట నూనెల ధరలు భగ్గుమంటున్నాయి. ఇరవై రోజుల కిందట రూ.90 ఉన్న లీటర్ పామాయిల్ నేడు రూ.120 చేరింది. సన్‌ఫ్లవర్, రైస్‌బ్రాన్ ఆయిల్ ధరలు రూ.130 నుంచి రూ.140 వరకు ఉన్నాయి. ఇక ఉల్లిపాయల ధరలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఎన్నికల సమయం వరకు కేవలం రూ.25లు నుంచి రూ.30లు వరకే ఉండేవి. ఫలితాల అనంతరం కూడా కొంత కాలం అందుబాటు ధరలో ఉండేవి. వ్యాపారులు ఇప్పుడు కొత్తవి నాసిరకం రూ.50, పాతవి కేజీ రూ.60కు విక్రయిస్తున్నారు. ఇక పప్పులు కూడా నిప్పుల్లా కాలిపోతున్నాయి. కేజీ కందిపప్పు రూ.173కు అమ్ముతున్నారు. రేషన్ దుకాణాల ద్వారా తక్కువ ధరలో నిత్యావసరాలు అందిస్తామన్న కూటమి ప్రభుత్వం కందిపప్పుతో సరిపెట్టింది.

కూర'గాయాల'తో విలవిల

మండల పరిధిలోని పలు గ్రామాల్లో కూరగాయలు పండిస్తున్నా ధరలు మాత్రం భగ్గుమంటున్నాయి. టమాటా కేవలం మూడు రోజుల వ్యవధిలో రూ.50 నుంచి రూ.80కి చేరింది. కొన్నిచోట్ల రూ.100కు విక్రయిస్తున్నారు. బీట్‌రూట్ రూ.70, క్యారెట్ రూ.80కి చేరింది. మిగతా కూరగాయల ధరలు రూ.50 నుంచి రూ.60 పలుకుతున్నాయి.

భగ్గుమంటున్న పూజ ద్రవ్యాల ధరలు

దసరా పండగ నేపథ్యంలో పూజా ద్రవ్యాల ధరలు భక్తులను భయపెడుతున్నాయి. ముఖ్యంగా స్వామివారికి సమర్పించే కొబ్బరికాయల ధరలకు రెక్కలు వచ్చాయి. రెండు వారాల క్రితం 20కు విక్రయించిన కాయ ఇప్పుడు రూ.30 అమ్ముతున్నారు. మరి కొంత పెద్దదిగా ఉంటే రూ.40 పలుకుతోంది. అదేమంటే గతంలో టన్ను రూ.28వేలకు వచ్చేదని, ఇప్పుడు రూ.40వేలు పెట్టాల్సి వస్తోందని వ్యాపారులు అంటున్నారు. దీపారాధనకు వినియోగించే నువ్వుల నూనె ధర కూడా 40శాతం పెరిగింది. గతంలో రూ.100కు ఇచ్చే డబ్బా ఇప్పుడు రూ.140కు అమ్ముతున్నారు. ఈ విధంగా అన్ని రకాల నిత్యావసరాలు పెరగడంతో వినియోగదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి.



తాటి కళ్లంత విందు..!



జనవరి నుంచి మే నెల వరకు.. ఒంట్లో వేడిని తుంచి చలువను పంచే కల్లును తాపించి, మార్చి నుంచి జూన్ వరకు శరీర ఉష్ణాన్ని తగ్గించే ముంజెలను తినిపించే తాటి వనాలు బాపట్ల ప్రాంతంలో కుప్పలు తెప్పలు. బాపట్ల పట్టణ శివారులోని ఒంగోలు – మచిలీపట్నం జాతీయ రహదారిలో పచ్చని పంట పొలాల మధ్య ఈ తాటితోపులు నేల నుంచి నింగికి వేసిన నిచ్చెనల్లా కనువిందు చేస్తున్నాయి. చూపరులను ఆకర్షిస్తూ.. ఆహ్లాద పరుస్తున్నాయి.

– సాక్షి ప్రతినిధి, బాపట్ల

పట్టభద్రుల ఓట్ల నమోదుకు ఎన్జీవో హోంలో ఫెసిలిటేషన్ సెంటర్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఓటర్ల నమోదుకు ఏపీ ఎన్జీవో హోంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తెలిపారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో శనివారం ఎన్జీజీవో కార్యవర్గ సభ్యులు, ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యుల్లో కూడా పట్టభద్రులు ఉన్నారని, వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. దీనికి ఏపీ ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణరెడ్డి, జిల్లా నేతలు పి. రమేష్, సతీష్, రాజబాబు, బీవీ రమణ, ఈ.విశ్వనాథ్, బి. నాగార్జున పాల్గొన్నారు.

విష జ్వరాలపై అప్రమత్తత అవసరం

పల్నాడు జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ రంగారావు



చిల్డ్రన్స్ వార్డులో సేవలపై ఆరా తీస్తున్న డాక్టర్ రంగారావు

సత్తెనపల్లి: విష జ్వరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ రంగారావు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగారావు మాట్లాడుతూ వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా విష జ్వరాలతో పలువురు వస్తున్నారన్నారు. వైద్యశాలకు వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. వైద్యశాలలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశమై పలు సూచనలు చేశారు. 25 మంది వైద్యులకు గాను 23 మంది ఉన్నారని, రేడియాలజిస్ట్ స్పెషలిస్ట్ మాత్రమే ఖాళీ ఉందన్నారు. వైద్యులందరూ నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో సేవలందించాలని ఆయన సూచించారు. ఆయనతో పాటు ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి. లక్ష్మణ రావు, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

ఈ–పంట నమోదులో తప్పులు సవరణకు 7వరకు గడువు



జొన్నలగడ్డలో పత్తి పంటను పరిశీలిస్తున్న డీఏవో మురళి

నరసరావుపేట రూరల్: ఈ–పంట నమోదులో తప్పులున్నట్టయితే ఈనెల 7వ తేదీలోపు సరి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి తెలిపారు. మండలంలోని జొన్నలగడ్డ, కేసానుపల్లి గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించి, పంటలను పరిశీలించారు. ఈ–పంట నమోదును తనిఖీ చేశారు. జొన్నలగడ్డలో పత్తి పంటను, కేసానుపల్లిలో వరి పొలాలను సందర్శించారు. సర్వే నంబరు, విస్తీర్ణం, రైతు వివరాలను తనిఖీ చేశారు. ఈ–పంట నమోదుపై సోషల్ ఆడిట్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రైతుల వివరాలు రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. జాబితాను పరిశీలించుకొని తప్పులు ఉన్నట్టయితే ఈనెల 7వ తేదీలోపు సరి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ పి.మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు, ఏఈవో బ్రహ్మయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సులు



మాట్లాడుతున్న జడ్జి పార్థసారథి

తాడికొండ: మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు భద్రత పెంచడమే లక్ష్యంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, నేషనల్ కమీషన్ ఫర్ ఉమెన్ సౌజన్యంతో జిల్లా వ్యాప్తంగా సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పార్థసారథి అన్నారు. తుళ్ళూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయమూర్తిగా బెంచ్‌పై నుంచి చూస్తే ప్రజలు చాలామంది తమకు చట్టాల గురించి తెలియదని చెబుతున్నారని పేర్కొన్నారు. సహజ న్యాయ సూత్రాలను ఆధారం చేసుకునే చట్టాలు ఏర్పడ్డాయన్నారు. చట్టాలు లేని రోజుల్లోనే న్యాయ వ్యవస్థ ఉందని గుర్తుచేశారు. చదువు లేకుండానే ఏది న్యాయం, ఏది అన్యాయం అనేది అప్పుడే తెలుసని పేర్కొన్నారు. కూలీ నాలీ చేసుకునే వారు అధికంగా మోసపోతున్నారని, వారికి న్యాయం చేయాలంటే చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మరో 10 సంవత్సరాల్లో మరింత మిన్నగా సమాజం మారుతుందన్నారు. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ భవిత, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ మంగళగిరి నాగరాజు, రీసోర్స్ పర్సన్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

నగరంపాలెం: జిల్లాలోని ప్రజలు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని హాల్‌లోని శనివారం సైబర్ నేరాలను పర్యవేక్షించే పోలీస్ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ మోసాలు జరిగితే టోల్‌ఫ్రీ నెంబర్ 1930లో సంప్రదించాలని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. టీఏడబ్ల్యూ (సోషల్ మీడియా అండ్ సైబర్ సెల్) ఇన్‌ఛార్జ్ సీఐ నాగమల్లేశ్వరరావు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు కానిస్టేబుళ్లకు కూడా కోర్టు మానిటరింగ్ పద్ధతిపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సిస్టం ఎస్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILE

DRIVING SCHOOL

■ గాంధి డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్స్‌చే స్త్రీ/పు॥లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1బ్రాడీపేట గుంటూరు ☏9297309612, 9347807270

EDUCATION

■ APOSS ద్వారా డైరెక్ట్ – 10th / ఒకే సం॥లో ఇంటర్, దూరవిద్య ద్వారా BA/ B.Com, B.Sc/ M.A/ M.Sc/ MBA/ MCA. శ్రీ వర్షిని, 2/6, బ్రాడీపేట, గుంటూరు-2 ☏ 9440214612/ 9553534072/ 9652146801

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ (EAPCET-2025 AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర: శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

DISTANCE EDUCATION

■ ఓపెన్ BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర: శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్ 2/3 అరండల్‌పేట, గుంటూరు 7396755801

REAL ESTATE

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ఫ్లాట్స్ అ/కొ సంప్ర। జనచైతన్య మా ప్రత్యేకత. 7382396677

■ ఇల్లు కొనుక్కోవడానికి వెతుకుతున్నారా? అయితే నం. JUNNUS ఏజెన్సీ. మేము మీరు కోరుకున్నా ఏరియాలో మీకు నచ్చిన ఇంటిని మీ బడ్జెట్లో 2 రోజుల్లో చూపిస్తాం. నం॥ 9701078858

■ గుంటూరుసిటీ హౌసింగ్‌బోర్డ్ 1006Sft, ఫ్లాట్-36ల॥,విద్యానగర్ హైస్కూల్‌బ్యాంక్‌కాలనీలో3500 Sft, డ్యూ॥హౌ॥ 1.75Cr, పొత్తూరు NH-16 దగ్గరలో 2800 Sft డ్యూ॥హౌ 2Cr ☏9966960009

■ గుంటూరు సిటీ లిమిట్స్‌లో ఇళ్ళు, ఇళ్ళ స్థలములు, ఫ్లాట్ అమ్మదలచిన, కొనదలచినవారు సంప్రదించగలరు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. డెవలప్‌మెంట్స్ కొరకు స్థలములు కావలెను. స్కంద మాత ఎంటర్‌ప్రైజెస్, గుంటూరు. 9885043839

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ప్లాట్లు, అమ్మదలచినా కొనదలచినా సంప్రదించగలరు. 62814 94079

FLAT FOR SALE

■ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీ బార్గవ కనస్ట్రక్షన్స్ నందు 2800 చ॥అ॥ల 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై: 7989456509, 9542757575

■ గుంటూరు, కొరిటిపాడు సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీ బార్గవ కనస్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 32bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై: 7989456509, 9542757575

HOUSE FOR SALE

■ 6 సెంట్లు గాయంవారిపాలెం గ్రామంలో పొన్నూరుకి 7 కి.మీ. & 4.5 సెంట్లు మోదుకూరు, పొన్నూరుకి 11 కి.మీ. వెంటనే రిజిస్ట్రేషన్. వివరాలకై సంప్ర : 83408 16281

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ గుంటూరు, పేరేచర్ల, ASR పెట్రోల్ బంకుకి అనుకుని ల్యాండ్ కన్వర్షన్ చేసిన 1.30 సెంట్లు కమర్షియల్ స్థలం అమ్మబడును. సెంటు 5 లక్షలు, బోర్ ✆ 9989591949

TOLET

■ గుంటూరు శ్యామలనగర్ 11వలైన్‌లో లగ్జరీ A/c 3BHK డ్యూప్లెక్స్ బిల్డింగ్ 3500 SFT ఫర్నిచర్ మరియు అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్ర॥ ☏8919937765

■ బిల్డింగ్ అద్దెకు కలదు: Place Perecherla Ring, Sattenapalli Road, 3floors each floor 800sft Granite Flooring with Lift, Office / Shop / Show Room / Clinic. 9848130255

TOLET COMMERCIAL

■ గుంటూరులోని గుంటూరువారితోట 8వలైను మెయిన్‌రోడ్‌లో బిల్డింగ్‌లో 3వఫ్లోర్ 1000 SFT లిఫ్ట్ సౌకర్యంతో ఆఫీసులకు, క్లీనిక్స్ అద్దెకుఇవ్వబడును.సంప్ర॥☏9133519353

TOLET / LEASE

■ గుంటూరు బ్రాడీపేట 4/11లో తూర్పు ఫేసింగ్ ఫస్ట్ ఫ్లోర్ 1600 చ॥అ॥ గల RCC బిల్డింగ్ హాస్టల్స్/ ఆఫీసులకు/ కమర్షియల్‌కు అనువైనది అద్దెకి ఇవ్వబడును. Cont: 7032137583

SERVICES

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్:4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

LEAK PROFF

■ లీక్ ప్రూఫ్ వర్క్స్ 100%గ్యారంటీ. అపార్ట్‌మెంట్ రీమోడలింగ్ చేయబడును. స్లాబ్ లీకేజీ, వాటర్ ట్యాంక్ లీకేజీ, వాష్‌రూమ్ ఏరియా లీకేజీ & చెదల మందునివారణ, సంప్ర.గుంటూరు☏7075558383

వధువు కావలెను

■ ముస్లిం/కట్న ప్రసక్తి లేదు/5:2/50సం కారు డ్రైవర్ /25000 PM/ గల వరునికి 40 సం॥ వయస్సు గల కుల ప్రసక్తి లేని, ఎవరైనా వధువు కావలెను☏9553808518

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లావణ్య పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

VASTHU

■ మీ ఇల్లు చూసి అంత కొలచి వాస్తు మార్పులు చెప్పబడును. కొత్త ఇంటి ప్లానులు 100% గ్యారంటీ ఇవ్వబడును. మీఇల్లుపూర్తయ్యే వరకు అందుబాటులో ఉండగలను. గోరు వాస్తు యం. మస్తాన్‌య్య☏9640984570

WANTED

■ ఇంట్లో పని, వంట పని చేయుటకు పనిమనిషి కావలెను. వసతి కల్పించబడును. సంప్ర॥ ☏9949284105

■ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం ఉన్న కార్ డ్రైవర్ మరియు ప్రముఖ జ్యూయలరీ షోరూంలో పనిచేయుటకు మంచి అనుభవం కలిగిన స్టోర్స్ మేనేజర్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి మంచిజీతం ఇవ్వబడును. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 8988873339, 9502055553

■ నిరుద్యోగులకు శుభవార్త. ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇప్పించబడును. ఆసక్తి కలవారు సంప్రదించండి. గుంటూరు. ఫోన్. 8328460518

■ గుంటూరు భారతపేటలో రోజు 3 లేదా 6 గంటలు క్రైస్తవ విజ్ఞాపన చేయగల స్త్రీ/పు॥ & ఆటోడ్రైవర్ కావలెను. క్రైస్తవ పెళ్ళి సంబంధాల కొరకు సంప్ర: 7989721270

■ ఒక ప్రముఖ రెసిడెన్షియల్ కాలేజి వారి మెస్‌లో పనిచేయుటకు వర్కర్స్ మగవాళ్ళు మాత్రమే కావలెను. కేవలం శాకాహార వంటలు మాత్రమే. పనిచేయవలసిన ప్రదేశం గుంటూరు.1.హెడ్ మాస్టర్30000/-, 2.హెడ్ అసిస్టెంట్ 20000/-, 3.టిఫిన్ మాస్టర్ 30000/-, 4.టిఫిన్ అసిస్టెంట్ 20000/-, 5.గ్రైండర్ వేసేవాళ్ళు 20000/-, 6.కూరగాయలు కోసేవారు 20000/-, 7.మెస్ ఆహారం తీసుకువెళ్ళే వర్కర్స్ 10000/- జీతాలు ఇవ్వబడును. భోజనం మరియు వసతి కల్పించబడును. మా దగ్గర చేసేవారు అందరూ తప్పనిసరిగా అడ్రస్ ప్రూఫ్ తప్పక చూపించవలెను. కనీసం 3 సం॥లు హోటల్‌లో (లేదా) కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 89784 80429/35

■ నిరుద్యోగులకు శుభవార్త. నెలకు లక్షకు పైగా సంపాదన, గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్‌ఆఫీస్‌నందు మార్కెటింగ్ సిబ్బంది& ఆఫీస్ ఇన్‌ఛార్జ్ మేడమ్ కావలెను☏8919352997

■ HP gas Santha enterprises 10/4 Arundelpeta, Guntur Need a Male Manager with prior experience and also godown keeper with prior experience. Cont: 90140 26071

■ Wanted Qualified & Experienced Lady Incharge for primary wing & High School, Social Teacher for reputed school in Guntur ☏8801307071, 8106208304

■ గుంటూరులో పనిచేయుటకు ఆటోడ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఏరియా వారీగా కమిషన్ బేసిస్‌పై లైన్ సేల్స్‌మెన్, హెల్పర్స్ కావలెను. TVS XL వున్న వారికి ప్రాధాన్యత. 8142099909, 9032280008

■ M.S Office, Excelలో అనుభవం ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీ॥10-15వేలు, ఆటోనగర్, తెనాలి. 9490157852, 7815829957

■ GVK సంస్థలో గుంటూరు, పల్నాడు జిల్లాలలో మెడిసిన్స్ డెలివరీ చేయుటకు M/F స్టాఫ్ కావలెను. మంచిజీతం సంప్ర: 7730997214, 9110364326

■ స్కూల్ మరియు కాలేజీలకు అవసరమైన విద్యార్థులు క్లాసు రూమ్‌లో చదువుకునే మంచి నాణ్యమైన పాత బెంచీలు అమ్మబడును. కావలసినవారు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91000 69416

■ Wanted Qualified & Experienced Academic Incharges, Teachers for I to V Claasses All Subjects, PET & Receptionist (with Computer Knowledge) Sumedha High School, NGGO's Colony, Guntur. 9440884154

■ గుంటూరులోని మాసంస్థ నందు పనిచేయుటకు లేడీటెలికాలర్స్‌కావలెను. ఉ॥చదవడం, వ్రాయడం వచ్చినవారు.జీ॥10000, వ॥18-40సం॥నోటార్గెట్స్, డెలివరీ బాయ్స్ కావలెను ☏8500347916

■ బోయపాలెం, వంకాయలపాడులోని ప్రముఖ పోల్స్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైనజీతం.సంప్ర॥☏8686935606

■ ప్రముఖ కంపెనీలో ఆన్‌లైన్ జాబ్ చేయుటకు ఫిమేల్ కావలెను. వ: 22-35 సం॥ వారం జీతం 6,000 – 10,000/- వర్క్ ఫ్రం హోమ్ జాబ్. సంప్ర: 7981552204

■ వేదం ఓల్డేజ్ హోమ్, తక్కెళ్ళపాడు, గుంటూరు వృద్ధులకు సేవచేయుటకు అనుభవం గల వర్కర్స్ వంటమనిషి కావలెను. సంప్ర: 7780791297, 9642791297

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692

■ కావలెను: మండలాల వారీగా జనతా సూపర్ మార్కెట్స్ బ్రాంచీలు నడుపుటకు, కనీస విద్యార్హత + ఆర్థిక స్తోమత + తగిన వసతి కలిగిన, ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలకు సంప్రదించండి: 9491415111, 8790797317.

■ శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావాలి. ఫ్రీ ఫుడ్ వసతి. జీ: 18K. ఫోన్ 9912011899

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెనాలి డబుల్‌హార్స్ బ్రాండ్ తొలి ఔట్‌లెట్ ప్రారంభం



ఔట్‌లెట్‌లో డైరెక్టర్ లక్ష్మీశైలజ, చైర్మన్ మునగాల శ్యామ్‌ప్రసాద్

తెనాలి: ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలో పేరొందిన తెనాలి డబుల్‌హార్స్ గ్రూప్ తన తొలి బ్రాండ్ ఔట్‌లెట్‌ను శనివారం నందివెలుగు–కొల్లిపర రోడ్డులోని మహదేవ దాల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ప్రారంభించింది. గ్రూప్ డైరెక్టర్ మునగాల లక్ష్మీశైలజ దీనిని ప్రారంభించాక మాట్లాడుతూ.. తమ అభివృద్ధి ప్రయాణంలో ఇదొక మైలురాయిగా వెల్లడించారు. ఔట్‌లెట్‌లో డబుల్‌హార్స్ సంస్థ పూర్తి ఉత్పత్తులను అందిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఇంటికి నాణ్యమైన ఉత్పత్తులను తీసుకురావాలనే తమ నిబద్ధతకు ఇదొక నిదర్శనమన్నారు. పెరుగుతున్న గ్లోబల్ వినియోగదారులకు సేవలందిస్తూనే, దేశీయ మార్కెట్‌లో బలోపేతమే లక్ష్యంగా సాగుతున్నట్టు తెలిపారు. ఖాతాదారులు, శ్రేయోభిలాషులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. డబుల్‌హార్స్ గ్రూప్ చైర్మన్ మునగాల వెంకట శ్యామ్‌ప్రసాద్, జనరల్ మేనేజర్ పీఎన్‌వీ కృష్ణప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

జీజీహెచ్ పరిసరాల్లో దుకాణాలు తొలగింపు

- తొలుత అడ్డుకున్న యజమానులు
- పోలీసు బందోబస్తుతో తొలగింపు
- నిరసన తెలిపిన చిరు వ్యాపారులు



జేసీబీల సాయంతో దుకాణాలను తొలగిస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది



రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న వ్యాపారులు

నెహ్రూనగర్: గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ (జీజీహెచ్) పరిసరాల్లోని దుకాణాలను నగరపాలక సంస్థ అధికారులు పోలీసుల సహకారంతో శనివారం ఉదయం తొలగించారు. కొన్ని సంవత్సరాలుగా జీజీహెచ్ ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి కొంత మంది చిరువ్యాపారులు చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ దుకాణాల వల్ల జీజీహెచ్‌లోకి ఎలుకల బెడద ఎక్కువ కావడంతోపాటు రాత్రి వేళల్లో అక్కడ మాదక ద్రవ్యాల విక్రయాలు సాగుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ దీనిపై నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. శనివారం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు జేసీబీల సహాయంతో షాపులను తొలగించేందుకు ఉదయం 9 గంటలకు అక్కడికి చేరుకున్నారు. 11 గంటల వరకు వ్యాపారులు అడ్డుకున్నారు. ఆ తరువాత జేసీబీల సహాయంతో దుకాణాలను తొలగించారు. దీంతో వ్యాపారులు రోడ్డుపై బైటాయించారు. తమ పొట్ట కొట్టవద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. కొంత సేపు ట్రాఫిక్ జాం అయింది. ట్రాఫిక్ పోలీసులు, కొత్తపేట పోలీసులు వచ్చి వ్యాపారులతో మాట్లాడి ట్రాఫిక్ క్లియిరెన్స్ చేశారు.

పోస్టుమార్టానికి మృతదేహం తరలింపు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో పెనుమాక గ్రామానికి చెందిన చిట్టిబోతుల శివమల్లేశ్వరరావు మృతి చెందడంతో ఆయన మూడవ భార్య మేడ్చర్ల నాగమల్లేశ్వరి తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు పోలీసులు ఆమె ఫిర్యాదు స్వీకరించి శనివారం తెల్లవారుజామున శివమల్లేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. శివమల్లేశ్వరరావు మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు పుట్టిన అనంతరం అనారోగ్యంతో మృతి చెందింది. అనంతరం పొన్నూరుకు చెందిన లీలావతిని రెండవ వివాహం చేసుకున్నాడు. ఈ విషయం దాచిపెట్టి విజయవాడకు చెందిన నాగమల్లేశ్వరిని 2019లో పెళ్లి చేసుకున్నాడు. లీలావతి దీనిపై పోలీసులను ఆశ్రయించారు. శివమల్లేశ్వరరావు, నాగమల్లేశ్వరి సహా మరో ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మొదటి భార్య పిల్లలతో కలిసి రెండవ భార్య లీలావతి.. శివమల్లేశ్వరావును చంపేందుకు ప్రయత్నిస్తోందని నాగమల్లేశ్వరి పోలీసులను ఆశ్రయించినా ఎక్కడా కేసు నమోదు కాలేదు. ఈ నెల మూడవ తేదీ గురువారం తెల్లవారుజామున పెనుమాకలోని లీలావతి ఇంట్లో మృతి చెందాడు. తాడేపల్లి పోలీసులను నాగమల్లేశ్వరి ఆశ్రయించారు. మొదట కేసు నమోదుకు నిరాకరించారు.